మద్యానికి డబ్బులు ఇవ్వలేదని..

భార్యను హత్యచేసిన భర్త

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10: మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదనే కోపంతో భార్యను భర్త దారుణంగా హత్య చేసిన ఘటన తిరుమలాయపాలెం మండలంలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన వృద్ధుడు పోలె పొంగు ఇస్తారి మద్యానికి బానిసయ్యాడు. రోజూ మద్యానికి డబ్బులు ఇవ్వాలని భార్య సరోజను విసిగించేవాడు. ఈ క్రమంలో బుధవారం కూడా మద్యం తాగడానికి డబ్బులు కావాలని భార్య సరోజను అడిగాడు. ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన భర్త ఇస్తారి ఆమె మెడకు వైరు కట్టి గట్టిగా లాగాడు. ఆమె స్పృహ కోల్పోయింది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి ఆమె అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు సుమన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చెరువుల్లో పూడిక తీయాలి

- ఆ మట్టి పొలాల్లోకి తోలుకునేలా రైతులకు సూచించాలి
- అధికారుల సమావేశంలో ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 10: చెరువుల్లో పేరుకపోయిన చెత్తను పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతోపాటు రైతుల పొలాల్లో సారవంతమైన ఎరువుగా ఉపయోగపడుతుందని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులకు సూచించారు. పూడికతీత పనులను పారదర్శకంగా చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఇరిగేషన్ అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చెరువులోని పూడికతీత పనులపై సమీక్ష నిర్వహించారు. చెరువు మట్టి పొలాల్లోకి తోలుకోవడంపై రైతులకు అవగాహన కల్పించాలని ఇరిగేషన్, వ్యవసాయశాఖల అధికారులకు సూచించారు. చెరువు మట్టి అవసరమైన రైతులు తమ పరిధిలోని రైతువేదికల్లో అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇరిగేషన్ ఎస్ఈ నరసింగరావు, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఈఈ మంగళ పూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే వడదెబ్బ నివారణ: కలెక్టర్

వడదెబ్బ ప్రమాదకరమని, జాగ్రత్తలతోనే నివారణ సాధ్యమని కలెక్టర్ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో 'వడదెబ్బ నుంచి రక్షించుకుందాం..' అనే ప్రచార పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, డీఎఫ్‌వో సిదార్థ విక్రమ్‌సింగ్, అడనపు డీసీపీ ప్రసాదరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ మాలతి పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

ఐడీవోసీలో ఎన్నికల సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

మామిళ్లగూడెం, ఏప్రిల్10: కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన లోక్‌సభ ఎన్నికల సహాయ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ బుధవారం ప్రారంభించారు. ఈ కేంద్రంలో ప్రజలకు ఓటరు సంబంధ సమస్యలు, సందేహాలు, జాబితాలో పేరు ఉన్నది లేనిదీ, ఏ పోలింగ్‌స్టేషన్‌లో ఓటు ఉన్నది తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు బ్లాంక్ నామినేషన్ పత్రాలు ఇవ్వడం, నామినేషన్ పత్రాల పూరింపులో సలహాలు, సందేహాల నివృత్తి, ఓటరు జాబితాలో అభ్యర్థి పేరు, అభ్యర్థుల ప్రపోజర్ల పేర్లు ఉన్నవీ లేనిది చూడడం జరుగుతుందన్నారు. సహాయ కేంద్రాన్ని ఓటర్లు, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

బాధిత కుటుంబాలకు 'సండ్ర' పరామర్శ

రామలక్ష్మి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సండ్ర

సత్తుపల్లి, ఏప్రిల్ 10: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కల్లూరు పంచాయతీలో బుధవారం పర్యటించారు. అక్కడ పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కల్లూరు శాంతినగర్‌కు చెందిన నల్లగట్ల రామలక్ష్మి మృతిచెందిన విషయం తెలుసుకున్న సండ్ర.. అక్కడికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, దార్లా నర్సింహారావు మాతృమూర్తి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు నల్లగట్ల రామలక్ష్మి, సీతారాములు, సంజీవరావు, పెడకంటి రామకృష్ణ, వెంకన్న, మేకల కృష్ణ, కొరకొప్పు ప్రసాద్, రాచమళ్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు, దుర్గారావు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాలో బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఖమ్మం సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 10: రంజాన్ సందర్భంగా ఖమ్మంలోని ఈద్గా ప్రార్థనా ప్రాంతాల్లో పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ పేర్కొన్నారు. నగరంలోని గొల్లగూడెం ఈద్గా ప్రాంతాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

పిండిప్రోలు గ్రామంలో కవాతు చేస్తున్న పోలీసు బలగాలు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10: మండలంలోని పిండిప్రోలు, కాకరవాయి, బచ్చోడు, జూపెడ తదితర గ్రామాల్లో బుధవారం రాత్రి పోలీసులు కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కల్పించే లక్ష్యంతో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐటీబీపీ, సెక్యూరిటీ ఫోర్స్, సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాలతో గ్రామాల్లోని వీధుల్లో కవాతు నిర్వహించారు.

ప్రశాంత ఎన్నికలకు పార్టీలు సహకరించాలి: ఏఆర్‌వో

ఓటు ప్రాధాన్యం తెలియజేసే కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఆర్‌వో రాజేశ్వరి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 10: పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పాలేరు నియోజకవర్గం ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎం రాజేశ్వరీ అన్నారు. బుధవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో హెల్ప్ డెస్కు, సువిధ యాప్‌లపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ రాంప్రసాద్, ఎన్నికల డీటీ రవిందర్, నాయకులు బెల్లం వేణుగోపాల్, కళ్లెం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్

మధిర రూరల్, కల్లూరు మండలాల్లో ఓటు హక్కు వినియోగంపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సాంబశివుడు

మధిర రూరల్/ సత్తుపల్లి/ బోనకల్లు, ఏప్రిల్ 10: ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. 'ఓటు హక్కు ప్రాధాన్యత – వినియోగం'పై మండలంలోని మహదేవపురం, ఇల్లూరు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 80 ఏళ్లుపైబడిన వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును ఇంటి నుంచే వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించినట్లు వివరించారు. అర్హులు ఈ వెలుసుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అర్హులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఫారం–6 ద్వారా కొత్తగా ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కల్లూరు తహసీల్దార్ సాంబశివుడు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. వివాహమై కొత్తగా గ్రామానికి వచ్చిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చునని, ఇప్పటికే సొంత గ్రామంలో ఓటు హక్కు ఉంటే దానిని ఇక్కడికి బదిలీ చేయించుకోవచ్చునని వివరించారు.

బోనకల్లులో..

ఓటు హక్కు ప్రాధాన్యం అనే అంశంపై బోనకల్లు కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని విద్యార్థినులకు తహసీల్దార్ పున్నం చందర్ బుధవారం అవగాహన కల్పించారు. ఎంపీడీవో రాజు, పంచాయతీ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేత

పెనుబల్లి/ వేంసూరు, ఏప్రిల్ 10: వీజీఎఫ్ ట్రస్టు ఆధ్వర్యంలో పెనుబల్లి వీఎం బంజర ఉన్నత పాఠశాల, టేకులపల్లి మోడల్ స్కూల్‌లకు ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను పలువురు అభినందించారు. ట్రస్టు బాధ్యులు సూర్యనారాయణ, బెల్లంకొండ శ్రీనివాసరావు, నరసింహారావు, రాంబాబు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, రామారావు, ఎస్.సత్యనారాయణ, కే.నాగరాజు, కేజీబీవీ ఎస్‌వో విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రింటర్ వితరణ: వేంసూరు మండలం కందుకూరు ఉన్నత పాఠశాలకు భరణిపాడు గ్రామ సొసైటీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు రూ.14 వేలు విలువ చేసే ప్రింటర్‌ను బుధవారం వితరణగా అందించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'కార్మికులకు వేతనాలివ్వాలి'

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 10: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా నాయకుడు అమర్లపూడి శరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వేతనాలను వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కుమారి, వెంకటరమణ, రాజేశ్వరి, ఖాసీంబీ, ప్రశాంత్, కల్యాణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి పనిచేస్తాం'

సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మం, ఏప్రిల్ 10: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పని చేస్తామని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని టీజీవో భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏలూరి మాట్లాడారు. మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ ఉన్నందున ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న కార్యాచరణ కొంత ఆలస్యమైందన్నారు. సమస్యలపై కార్యాచరణ నిరంతరం కొనసాగుతుందన్నారు. సంఘం నాయకులు సుధారాణి, విజయలక్ష్మి, గణేశ్, సతీశ్, మోదుగు వెంకటేశ్వర్లు, వీరస్వామి, కృష్ణారావు, పుష్పరాజ్, రమేశ్, సంజీవ రెడ్డి, నాగేశ్వరరావు, రమణ, గుంటుపల్లి శ్రీనివాసరావు, గంగవరపు బాలకృష్ణ, జైపాల్, దుర్గాప్రసాద్, తాళ్లూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ

కొణిజర్లలో కిట్లు పంపిణీ చేస్తున్న ట్రస్టు బాధ్యులు

సత్తుపల్లి/ కొణిజర్ల/ పెనుబల్లి, ఏప్రిల్ 10: పట్టణంలోని నిరుపేదలకు అమ్మ ఆషాఖాన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం రంజాన్ కిట్లు అందించి రంజాన్ వేడుకలను నిర్వహించారు. పల్లెల్లో రంజాన్ వేడుకల పేరుతో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల్లోని పల్లెల్లో మసీదులకు దాతల సహాయంతో సాయం అందించామని ట్రస్టు బాధ్యులు వివరించారు. అలాగే, నిరుపేదలు, దివ్యాంగులకు రంజాన్ తోఫాలు అందించినట్లు తెలిపారు.

కొణిజర్లలో..

కొణిజర్ల మండలం తనికెళ్ల సీపీఐ కార్యాలయంలో గడల సీతారామయ్య మెమోరియల్ ట్రస్టు నుంచి వారి కుమారుడు గడల భాస్కర్‌రావు స్థానిక ముస్లింలకు బుధవారం రంజాన్ తోఫా అందజేశారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి మండలం అడవిమల్లెల గ్రామంలో ముస్లింలకు సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ రంజాన్ తోఫా అందజేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

జమలాపురంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 10: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆలయ యాగశాలలో పూజారులు బుధవారం ఆవాహిత సర్వదేవతల పూజ, మండపారాధనలు, అగ్నిమథనం వంటి వైదిక ప్రక్రియలు జరిపారు. తర్వాత సర్వతోభద్ర మండపంలో వేదమంత్రోచ్చారణలతో కలిశస్థాపన నిర్వహించారు. దేవాలయ ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయదేవశర్మ పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉప్పల రాజీవ్‌శర్మ, ఆలయ కార్య నిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ పర్యవేక్షకులు కే.విజయకుమారి, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఉప్పల వెంకటజయదేవశర్మ తదితరులు పాల్గొన్నారు.

'పార్టీ మారానన్న వార్తలు నిజం కాదు'

కారేపల్లి, ఏప్రిల్ 10: నేను బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరానన్న వార్తలు నిజం కాదని విశ్వనాథపల్లి పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు సిద్దం శెట్టి నాగయ్య స్పష్టం చేశారు. మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 9న జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే తన మెడలో ఉన్న కండువాను నాకు కప్పారని, దీంతో తాను పార్టీ మారినట్లు ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. పార్టీ మారే ఆలోచన లేదని, బీఆర్ఎస్‌లోనే ఉన్నానని తెలిపారు.

పండితాపురం ఘటనలో ఇరువర్గాలపై కేసులు

కారేపల్లి (కామేపల్లి), ఏప్రిల్ 10: కామేపల్లి మండలం పండితాపురంలో ఈ నెల 9న రాత్రి జరిగిన ఘర్షణలో ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ బుధవారం తెలిపారు. పాత గొడవల నేపథ్యంలో జరిగిన ఘటనలో ఇరు వర్గాల వారికి గాయాలయ్యాయి. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలో 144 సెక్షన్ అమల్లో ఉందని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వీధి వ్యాపారులకు గొడుగుల వితరణ

పెనుబల్లి, ఏప్రిల్ 10: వీఎం బంజర లయన్స్ క్లబ్ సప్తగిరి ఆధ్వర్యంలో వీఎం బంజరలో వీధి వ్యాపారులకు బుధవారం గొడుగులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే అబ్దుల్‌సలాం, పోట్రు వెంకటేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, పొన్నగంటి వినాయకప్రసాద్, నాళ్ల జయరాం, శ్రీధరాల సుబ్బారావు, అనుమోలు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత గల నాయకుడు రజబ్ అలీ: సీపీఐ

వైరా టౌన్, ఏప్రిల్ 10: కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేత, నిబద్ధత కలిగిన నాయకుడు రజబ్ అలీ అని సీపీఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు అన్నారు. పట్టణంలోని రజబ్ అలీ భవనంలో బుధవారం రజబ్ అలీ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. రాఘవరావు, అశోక్ పాల్గొన్నారు.

'ఈజీఎస్ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి'

కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 10: ఈజీఎస్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బందెల వెంకయ్య అన్నారు. మండలంలోని కాచిరాజుగూడెంలో ఉపాధి హామీ కూలీలతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

నేటినుంచి వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు

ఖమ్మం వ్యవసాయం, ఏప్రిల్ 10: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో గురువారం నుంచి నాలుగురోజులపాటు క్రయవిక్రయాలు ఉండవని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురు, శుక్రవారాల్లో రంజాన్ పర్వదినం కారణంగా సెలవులు ఉంటాయని, శనివారం, ఆదివారం వారాంతపు సెలవులు ఉంటాయని వివరించారు. అందువల్ల ఈ నాలుగు రోజులూ మార్కెట్‌కు సెలవు ఉంటుందని, ఈ నెల 15న సోమవారం యథావిధిగా క్రయవిక్రయాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి: ఈయూ

సమావేశంలో పాల్గొన్న ఖమ్మం నాయకులు

ఖమ్మం, ఏప్రిల్ 10 : ఆర్టీసీని ఆదుకోవాలని ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) రాష్ట్ర కమిటీ గౌరవాధ్యక్షుడు కే పద్మాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన యూనియన్ రాష్ట్ర కమిటీ సభావేశంలో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఫ్రీ బస్సు సదుపాయానికి సంబంధించి ప్రభుత్వం సుమారు రూ.1,200 కోట్లు చెల్లించాల్సి ఉందని అన్నారు. వీటిని వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఆర్టీసీ ఎండీని కలిసి ఆయా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యూనియన్ నాయకులు ఎస్.బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మధిర శ్రీచైతన్య విద్యార్థుల పత్రిభ

ఐఎన్‌టీఎస్‌వో ప్రతిభ చూపిన శ్రీచైతన్య విద్యార్థులు

మధిర, ఏప్రిల్ 10: ఐఎన్‌టీఎస్‌వో ఫలితాల్లో పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుబి మోగించారు. ఐఎన్‌టీఎస్‌వో ఫైనల్ లెవెల్ పరీక్షలో 231 మంది హాజరుకాగా అందులో 174 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ సాధించి, ఆలిండియా లెవల్‌లో ఒకటో, రెండో, నాలుగో, ఐదో బహుమతులు కైవసం చేసుకున్నారు. పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఆకెళ్ల భారతి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీనరేష్, శేషకుమారి పాల్గొన్నారు.

నగరంలో మామిడి మేళా ప్రారంభం

మామిడి మేళాను ప్రారంభిస్తున్న పద్మశ్రీ వనజీవి

ఖమ్మం వ్యవసాయం, ఏప్రిల్ 10: కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో నగరంలోని పెవిలియన్ మైదానంలో కార్బైడ్‌రహిత మామిడిమేళా ఏర్పాటు చేశారు. పద్మశ్రీ వనజీవి (దరిపెల్లి) రామయ్య ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ఈ మేళాను ప్రారంభించారు. అన్ని రకాల మామిడి పండ్లను మేళాలో అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.

'ఉపాధి పనులను పట్టణాలకూ విస్తరించాలి'

సత్తుపల్లి, ఏప్రిల్ 10: ఉపాధి హామీ పనులను ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తాళ్లమడలోని ఉపాధి కూలీలతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి పనులను పట్టణాలకూ విస్తరించాలని కోరారు.

రామాలయం పాలకవర్గం ఎన్నిక

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 10: సత్తుపల్లి ప్రధాన సెంటర్‌లో ఉన్న కోదండ రామాలయం ప్రాంగణంలో ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షుడిగా చలసాని సాంబశివ రావు, గౌరవ సలహాదారులుగా కొత్తూరు ప్రభాకర్‌రావు, గుడిమెట్ల గాంధీ, కోరుకొండ వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా కొత్తూరు సత్యనారాయణ, కార్యదర్శిగా అనుమోలు సురేష్‌కుమార్, కోశాధికారిగా తోట రమేష్‌బాబుతో పాటు 30 మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

'నవోదయ' విద్యార్థినికి సత్కారం

వైరా టౌన్, ఏప్రిల్ 10: నవోదయలో సీటు సాధించిన మండలంలోని ఏకైక విద్యార్థిగా నిలిచిన కుదురుపాక పవన్‌తేజ్‌కు సన్మానించారు. డాక్టర్ మోహన్‌రావు, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గజ్జల వెంకన్న, ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

బీటెక్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత

ల్యాప్‌టాప్ అందజేస్తున్న క్లబ్ బాధ్యులు

వైరా టౌన్, ఏప్రిల్ 10: బీటెక్ చదువుతున్న వైరాకు చెందిన ఫనితి నేహాశ్రీకి గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో ల్యాప్‌టాప్ అందజేశారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుండ్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

చింతకాని, ఏప్రిల్ 10: మండలంలోని నాగులవంచలో ఓ ఇంటి వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచార మేరకు ఎస్సై షేక్ నాగుల్‌మీరా సిబ్బందితో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసులు నమోదు చేశారు. వారి నుంచి రూ.10 వేల నగదు, మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

'కోటమైసమ్మ' బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కారేపల్లి, ఏప్రిల్ 10: మండలంలోని కోటమైసమ్మ ఆలయం ప్రాంగణంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న పవిత్ర బ్రహ్మోత్సవాలను ఆలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, కార్యనిర్వహణాధికారి వేణుగోపాలాచార్యులు ప్రారంభించారు. ఆలయ పురోహితుడు కొత్తలంక కైలాసశర్మ, మూడు జ్యోతి పాల్గొన్నారు.

14 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

కూసుమంచి, ఏప్రిల్ 10: శ్రీరామ నవమి సందర్భంగా మండలంలోని జీళ్లచెరువులో పొంగులేటి యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి మూడు రోజుల పాటు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ముద్రబోయిన సత్యనారాయణ, ఐతగాని నాగేశ్వరరావు, మొక్కా ఉపేందర్, మద్దెల ఉపేందర్, కొండా శ్రీనివాసరావు తెలిపారు. జీళ్లచెరువులో బుధవారం విలే